క్లుప్తంగా

రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న నాగిరెడ్డి

ఎర్రుపాలెం: మండలంలోని లక్ష్మీపురం–బుచ్చిరెడ్డిపాలెం బీటీ రోడ్డు నిర్మాణానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రూ.2.5 కోట్ల నిధులను మంజూరు చేయగా ఆదివారం పనుల నిర్మాణానికి కాంగ్రెస్ కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు తల్లపురెడ్డి నాగిరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, రైతులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దాతలు

సత్తుపల్లిరూరల్: మండలంలోని గౌరిగూడెం గ్రామానికి చెందిన విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సింగిరెడ్డి కేశవరెడ్డి రూ.30వేల దుప్పట్లను ఎస్టీ కాలనీ వాసులకు ఆదివారం మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. నార్వేలో ఉంటున్న తన మనువడు గాదె ఇషాన్ పుట్టిన రోజు సందర్భంగా ఈ దుప్పట్లు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఎంపీడీఓ భీమిరెడ్డి రవీందర్‌రెడ్డి, గాదె వెంకటరెడ్డి, దేవగిరి కేశవరెడ్డి, గుంటూరు శివ శంకర్‌రావు, మేరున సత్యనారాయణరెడ్డి, మందపాటి చెన్నారెడ్డి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు ప్రకాశరావు, బి.మధుసూదన్‌రాజు, బోడేపూడి బాబు, సాంబశివరెడ్డి, నిరంజన్ రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలపై చర్య తీసుకోవాలి

పెనుబల్లి: మండల పరిధిలోని పార్థసారధీపురంలో రైతులకు నకిలీ మొక్కజొన్న విత్తనాలు అమ్మిన వారిపై చర్యలు తీసుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. ఆదివారం నకిలీ విత్తనాల వల్ల పంట సరిగ్గా రాని మొక్క చేలను సీపీఎం నాయకులు పరిశీలించారు. వెంకటేశ్వరరావు, రాఘవులు, శివరావు తదితరులు పాల్గొన్నారు.

దోషులను కఠినంగా శిక్షించాలి

ముదిగొండ: కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం ఘటనలో నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని ఐద్వా మండల కార్యదర్శి పయ్యావుల ప్రభావతి డిమాండ్ చేశారు. మండలపరిధిలోని చిరుమర్రిలో ఐద్వా ఆధ్వర్యంలో ఆదివారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఐద్వా ప్రతినిధులు కోలేటి అరుణ, చావగాని లలిత, మోర గట్టమ్మ, నాగమణి, సులోచన, మంజుల, సూరమ్మ, పద్మ, కోలేటి ఉపేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వంతెనల కోసం నిరీక్షణ

వర్షాకాలంలో ఉప్పొంగుతున్న వాగులతో తీవ్ర ఇక్కట్లు

- పలు గ్రామాలకు నిలిచిపోతున్న రాకపోకలు
- స్తంభిస్తున్న జనజీవనం



జన్నారం- అంజనాపురం మధ్య ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు (ఫైల్)

ఏన్కూరు: వాగులపై వంతెనలు లేక మండల ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. వర్షాకాలం వచ్చిందంటే పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. జనజీవనం స్థంభించిపోతుంది. విద్యార్థులు పాఠశాలకు డుమ్మా కొట్టాల్సివస్తుంది. రైతులు తమ పంటలు చూసుకోకుండా ఇంటివద్దనే కూర్చోవల్సి వస్తుంది. మండలంలో అనేక గ్రామాల్లో వాగులపై వంతెనల లేవు. మండల ప్రజలు పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్న వీరి ఆశలు నేరవేరడం లేదు.

వాగు పొంగితే బడులకు, పొలాలకు బంద్..

మండల పరిధిలోని జన్నారం నుంచి అంజనాపురం వాగు వర్షాకాలంలో పలుమార్లు పొంగుతుంది. దీంతో జన్నారం నుంచి ఆరికాయలపాడు మధ్యవాగు ఉండడంతో వర్షాకాలంలో పూర్తిగా రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఆరికాయలపాడు రైతులు జన్నారంలోని తమ పొలాలను చూసుకోవాలంటే గద్దలగూడెం మీదుగా అంజనాపురం నుంచి సుమారు 10 కి.మీ ప్రయాణించి జన్నారం రావాలి. అదేవిధంగా జన్నారం రైతులు ఆరికాయలపాడులో ఉన్న తమ పొలాలకు వెళ్లాలన్నా అదేవిధంగా ప్రయాణించాల్సి ఉంది. రంగాపురం మూలపోచారం మధ్య వాగు పొంగినపుడు ఇరు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రేపల్లెవాడ–నాచారం మధ్య ఉన్న వాగుపై వంతెన లేకపోవడంతో పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రేపల్లెవాడ నుండి నాచారం, గంగుల నాచారం, కాలనీ నాచారం, భద్రుతండా, బీమ్లా తండా, రాజులపాలెం, ఒంటిగుడిసె గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు కొనసాగించాల్సి ఉంది. వర్షాకాలంలో ఈ వాగు పొంగినపుడు అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయి. విద్యార్థులు పాఠశాలకు సెలవుపెట్టాల్సిందే. రైతులు తమ పొలాలకు వెళ్లే పరిస్థితి లేదు. వంతెనల కోసం నిర్మించాలని మండల ప్రజలు అధికారులను, ప్రజాప్రతినిధులను కొరుతున్నా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి వంతెనలు నిర్మించాలని మండల ప్రజలు కోరుతున్నారు.



రేపల్లెవాడ-నాచారం మధ్య (ఫైల్)



మూలపోచారం- రంగాపురం మధ్య (ఫైల్)

పంటలు చూసే పరిస్థితి ఉండదు



మాకు ఆరికాయలపాడులో పొలాలున్నాయి. జన్నారం – ఆరికాయలపాడుకు వాగుపై వంతెన లేకపోవడంతో వర్షాకాలం వచ్చిందంటే వాగుపొంగుతుంది. దీంతో మేము పొలాలకు వెళ్లే పరిస్థితి లేదు. అంజనాపురం మీదుగా గద్దలగూడెం నుంచి ఆరికాయలపాడు వెళ్లాలి. వంతున నిర్మిస్తే వాగు దాటితే మా పొలంలోకి వెళ్లొచ్చు.

– కొండపల్లి నరేష్, రైతు, జన్నారం

ఎవరూ పట్టించుకోవడం లేదు



ఆరికాయలపాడు – జన్నారం వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని ఎన్నికల ముందు ఓట్లు బహిష్కరించాం. అప్పుడు అధికారులు వచ్చి సమస్యను ఉన్నాతాధికారుల దృష్టికి తీసుకువెళతాం ఓటింగ్ పాల్గొనమని కోరగా పాల్గొన్నాం. ఇప్పటి వరకు ఏ అధికారి మా ఊరు రాలేదు. ఇప్పటికైన స్పందించి వాగుపై వంతేన నిర్మాణం చేపట్టాలి.

– భట్టు హనుమంతు రెడ్డి, ఆరికాయలపాడు

రుణమాఫీ సమస్యలు పరిష్కరించాలి



వైరా: సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వైరా: రైతు రుణమాఫీ సమస్యలను వెంటనే పరిష్కరించి, రూ.2 లక్షలకు పైగా రుణం పొందిన రైతులకు రుణమాఫీ డబ్బులు జయ చేయాలని అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. వైరాలోని బోడేపూడి భవన్‌లో ఆదివారం నిర్వహించిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. కొన్ని రోజుల కిందట నిర్వహించిన రైతుసదస్సు సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి రుణమాఫీ పూర్తయిందని ప్రకటించారు కానీ 50 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదన్నారు. నాయకులు బొంతు రాంబాబు, ముళ్లపాటి సీతరాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, షేక్. లాల్ మహ్మద్, మందడపు మధుసూదన్‌రావు, వెంకటేశ్వరరావు, మేదరమెట్ల పూర్ణయ్య, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు



మధిర: మాట్లాడుతున్న పాపినేని రామనర్సయ్య

మధిర: రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడంపై రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని రైతు సంఘం మండలాధ్యక్షుడు పాపినేని రామనర్సయ్య ఆరోపించారు. మండలంలోని ఖమ్మంపాడులో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రైతులను మోసగించిన ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంగళవారం మధిర తహసీల్ ఎదుట ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. దశలవారీగా కలెక్టరేట్, ఎమ్మెల్యేలు, మంత్రుల ఇళ్లను సైతం ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, నాయకులు అంగడాల అమరయ్య, బాదినేని వెంకటనరసయ్య, మస్తాన్, బ్రహ్మం, కృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా బోనాలు..



కొణిజర్ల: తనికెళ్ల ముత్యాలమ్మ దేవాలయంలో..



కారేపల్లి: వెంకటసాయినగర్‌లో..

శ్రావణమాస బోనాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ తల్లి ఆలయాలకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో నృత్యం చేసుకుంటూ సందడి చేశారు. నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కోళ్లు, మేకలు బలిచ్చి ప్రత్యే పూజలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్



సత్తుపల్లిటౌన్: అయ్యగారిపేటలో ముత్యాలమ్మకు పూజలు చేస్తున్న భక్తులు

రాఖీ వేడుకలు



ఏన్కూరు: రాఖీ ఆకారంలో కూర్చున్న విద్యార్థులు



సత్తుపల్లిటౌన్: రాఖీలు కడుతున్న దృశ్యం

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీ రామచంద్రా మిషన్‌లో ఆదివారం రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యాసకులకు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. శ్రీనివాసరెడ్డి, కృష్ణారావు, పర్సురాంరెడ్డి, చారి, రవి, కృష్ణవేణి, పద్మావతి, జ్యోతి, సుస్మిత, డాక్టర్ వెంకటేశ్వరరావు, రమణ ఉన్నారు.

విద్యార్థుల వినూత్న ప్రదర్శన

ఏన్కూరు: మండల పరిధిలోని తిమ్మారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని విద్యార్థులందరు రాఖీ ఆకారంలో కూర్చొని ప్రదర్శన చేసారు. ఉపాధ్యాయులు రాంచందర్, స్వర్ణకుమారి, ఫణికుమార్, శోభన్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సత్తుపల్లిరూరల్: స్థానిక సింగరేణి పీవీ నర్సింహారావు సెంటినరీ(సింగరేణి క్వార్టర్స్) కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎర్ర బట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఆదివారం జేవీఆర్ ఓసీ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రహ్లాద్‌ను కలిసి చర్చించారు. సింగరేణి క్వార్టర్స్‌లో ఓపెన్‌జిమ్, పార్కు ఏర్పాటు చేయాలని, కాలనీలో షాపింగ్‌కాంప్లెక్స్‌లను వెంటనే ఓపెన్ చేయాలని, సూపర్ బజార్ ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీలో రోడ్లకు లైటింగ్ ఏర్పాటు చేయాలని, డిస్పెన్సరీకి సదుపాయాలు పెంచాలన్నారు జేవీఆర్ ఓపెన్ కాస్టులో స్టేజీ నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్రాంచ్ జాయింట్ సెక్రటరీ ఎర్ర భాస్కర్, నాగప్రకాష్, ఫిట్ సెక్రటరీ ఎం.రామారావు, అసిస్టెంట్ సెక్రటరీ కోటి ఉన్నారు.

21న వైద్య శిబిరం

కొణిజర్ల: ఈ నెల 21న కొణిజర్ల పీహెచ్‌సీ పరిధిలోని ఆయుర్వేద వైద్యశాలలో వృద్ధులకు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ తన్నీరు రాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధులకు పలు రకాల దీర్ఘకాలిక వ్యాధులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ప్రయాణం ప్రమాదకరమే..!

- శిథిలావస్థలో కల్వర్టులు, విరిగిపోయిన రెయిలింగ్‌లు
- హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేయాలని కోరుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు



మీనవోలు కట్లేరు బ్రిడ్జిపై విరిగిన రెయిలింగ్



ఎర్రుపాలెం-కేశిరెడ్డిపల్లి రోడ్డులో ప్రమాదకరంగా ఉన్న కల్వర్టు

ఎర్రుపాలెం: మండలంలోని ఆర్‌అండ్‌బీ రోడ్లకు అనుసంధానంగా ఉన్న నాగార్జునసాగర్ కాల్వలపై నిర్మించిన కల్వర్టుల వద్ద ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారింది. శిథిలమైన కల్వర్టుల వద్ద పెను ప్రమాదాలు పొంచి ఉన్నాయి. మీనవోలు కట్లేరు వంతనపై, నర్సింహాపురం, వెంకటాపురం, కేశిరెడ్డిపల్లి తదితర గ్రామాల వద్ద ఎన్ఎస్పీ కాల్వలపై నిర్మించిన కల్వర్టులు శిథిలమయ్యాయి. రెండు వైపులా కల్వర్టు రెయిలింగ్‌లు పూర్తిగా విరిగిపోయాయి. దీంతో ఇక్కడ పరిస్థితిని చూసిన వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. కనీసం ఇక్కడ ప్రమాదం పొంచి ఉందనే హెచ్చరిక బోర్డులను ఆర్‌అండ్‌బీ, ఎన్ఎస్పీ అధికారులు ఏర్పాటు చేయలేదు. ఈ రహదారులపై నిత్యం ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కల్వర్టుల వద్ద పొంచి ఉన్న ప్రమాదంతో వాహనచోదకులు గుప్పిట్లో ప్రాణాలు పెట్టుకుని పయనం సాగిస్తున్నారు. ఆటోలు, ద్విచక్ర వాహనాలు, బస్సులు తిరుగుతుంటాయి. దశాబ్దాలుగా కల్వర్టుల బాగోగులను అధికారులు పట్టించుకోకపోవడంతో పాలకుల తీరును నిరసిస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



ఎర్రుపాలెం నుంచి కేశిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలోని కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. సమస్య పరిష్కారం చేయాలని అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశాం. ప్రమాదకరంగా కల్వర్టు ఉండటంతో ప్రయాణానికి భద్రత లేకుండా ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలి.

– గుర్రాల విజయ, మాజీ సర్పంచ్, ఎర్రుపాలెం

మరమ్మతులు చేయించాలి



మీనవోలు గ్రామం వద్ద, నర్సింహాపురం వద్ద వంతెనలు, రెయిలింగ్‌లు రెండువైపులా పలు చోట్ల విరిగాయి. దీంతో ప్రమాదం జరిగితే కట్లేరులోకి వాహనాలు పడే అవకాశం ఉంది. ప్రమాదాలు జరగకముందే అధికారులు మేల్కోవాలి. ఇప్పటికై నా పాలకులు, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.– కుదుముల మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపీటీసీ, మీనవోలు

ప్రతిపాదనలు పంపించాం



శిథిలమైన కల్వర్టుల మరమ్మతులకు నిధుల మంజూరు కోరుతూ ప్రభుత్వానికి నివేదించాం. పలు కల్వర్టుల ప్రయాణం ప్రమాదకరంగా ఉన్న విషయం వాస్తవమే. నిధుల మంజూరు కాగానే శిథిల కల్వర్టులకు మరమ్మతులు చేసేందుకు చర్యలు తీసుకుంటాం.

– సాంబశివరావు, డీఈ, ఎర్రుపాలెం

పాపన్నగౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి



సత్తుపల్లి: పాపన్నగౌడ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాగమయి, నాయకులు



వైరా: నివాళులర్పిస్తున్న నాయకులు



కొణిజర్ల: తుమ్మలపల్లిలో..



తల్లాడలో..



పెనుబల్లిలో..

సత్తుపల్లి: బహుజన వీరుడు సర్దార్ పాపన్నగౌడ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు అన్నారు. పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా ఆదివారం గౌడ సేవా సంఘం ఆధ్వర్యంలో సత్తుపల్లిలో పాపన్న గౌడ్ చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, దయానంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీలు చింతలపాటి వెంకటేశ్వరరావు, చల్లారి వెంకటేశ్వరరావు, చింతలపాటి సత్యనారాయణ, నాగేశ్వరరావు, కంటే అప్పారావు, చిల్లపల్లి చక్రవర్తి, మిద్దే రామకృష్ణ, శ్రీను, వంగా శ్రీను, రాఘవరావు, సందీప్ పాల్గొన్నారు.

వైరా: వైరా నియోజకవర్గ కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న గౌడ్ గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, బాలబోయిన నర్సింహరావు, వెంకటేశ్వరరావు, చలమల రామకృష్ణ, కృష్ణమూర్తి, పర్సా రవి తదతరులు పాల్గొన్నారు.

వేంసూరు: మండలకేంద్రంలోని గౌడ సంఘం కార్యాలయంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ నాయుడు వెంకటేశ్వరరావు, చింతలపాటి వెంకటేశ్వరరావు, వాకా చెన్నారావు, మల్లెల్లి నాగేశ్వరరావు, వెంకట్రావ్, పర్సా రాంబాబు, మల్లెల్లి చెన్నారావు, బాలకృష్ణ, నరసింహ, ఫణికృష్ణ పాల్గొన్నారు.

కారేపల్లి: స్థానిక బస్టాండ్ సెంటర్‌లో పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు పోలగాని శ్రీనివాసరావు గౌడ్, ఆదెర్ల రాములు, అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట కార్యదర్శి ఆదెర్ల రాములు, వెంకటేశ్వర్లు, నారాయణ, చంద్రయ్య, రాంబాబు, సత్యనారాయణ, రమేష్, తాజుద్దీన్, సుబ్బయ్య పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని పలు గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాలకు, చిత్రపటాలకు గౌడసంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బిచ్చాల భిక్షం, సెదులు, వెంకన్న, అన్వేష్, రామకోటి, నాగేశ్వరరావు, పెద్ద భాస్కర్ పాల్గొన్నారు.



వేంసూరులో..



కారేపల్లిలో..



ముదిగొండ: వల్లభిలో..

ఎమ్మెల్యే విస్తృత పర్యటన

కారేపల్లి: మండలంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు వివాహాది శుభకార్యాలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇటీవల మృతిచెందిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. టీపీసీసీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండలాధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్, నాయకులు నర్సింగ్ శ్రీనివాసరావు, పెద్దబోయిన ఉమాశంకర్, ఇమ్మడి తిరుపతిరావు, మేదరి టోనీవీరప్రతాప్, అడప పుల్లారావు, మల్లేల నాగేశ్వరరావు, ఆదెర్ల రాములు, వినోద్, షేరు, షఫీ, బాషింగ్, మంగ్యానాయక్, చాంద్‌నీ, తొగర శ్రీను తాజుద్దీన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.